# సంబంధాలను నిర్వహించుట

## (Maintaining Relationships)

**లేఖన భాగం**: 2 కొరింథీ. 1:12-7:16.

### ఉపోద్ఘాతం

గత పాఠంలో మనం అర్థం చేసుకున్నట్లుగానే ఈ వాక్య భాగంలోని నాటకం అకయలోని సంఘాలతో అపొస్తలుడైన పౌలు మంచి గుణంగల స్థాయిని నిర్వహించడాన్ని గూర్చి ఉంది. గత పాఠంలో ఉన్న ప్రత్యేకమైన శ్రద్ధ యదార్థతను గూర్చి ఉంది. సంగ్రహించిన ఒక మాట: "**యదార్థత** అనేది మంచి **గుణం**లో ఒక లక్షణం, అయినా సరే, దేవుని గూర్చి మరియు ఆయన సృష్టిని గూర్చిన **సంబంధాలు** మరియు అనుకూలమైన వైఖరులు కూడా లక్షణాలే." క్రైస్తవ గుణంలోని సంబంధాలకు దైవిక సూత్రాలను గూర్చి చెప్పడమే ఈ పాఠంలో ఉన్న ప్రత్యేకమైన శ్రద్ధ. ఈ రెండు పాఠాల కొరకైన వాక్య భాగంలో ఈ సూత్రాలను అర్థం చేసుకొనవచ్చును. ఈ పాఠం రెండో పాఠానికి కొనసాగింపుగా ఉంది.

### పాఠం

*మా అతిశయమేదనగా, లౌకిక జ్ఞానం ననుసరింపక, దేవుడనుగ్రహించు పరిశుద్ధతతోను నిష్కాపట్యము తోను **దేవుని కృపనే** అనుసరించి లోకములో నడుచుకొంటిమనియు, **విశేషముగా మీ యెడలను** నడుచుకొంటిమనియు, మా మనస్సాక్షి సాక్ష్యమిచ్చుటయే. 2 కొరింథీ. 1:12.*

లోక రాజ్యంలోని పొరుగువారితో మనకుండే సంబంధాలను గూర్చి క్రైస్తవులు ఎరిగినవారు. మన ప్రవర్తన "దేవుడనుగ్రహించు పరిశుద్ధతతోను నిష్కాపట్యముతోను" ఉందని మన మనస్సాక్షి తప్పక సాక్ష్యమివ్వాలి. సంబంధాలు మన ప్రవర్తన స్వభావము యొక్క ప్రతిబింబము. యాకోబు చెప్పినట్లు జీవితం యొక్క వాస్తవం తరచుగా ప్రదర్శించబడుతుంది; "దీనితో తండ్రియైన ప్రభువును స్తుతింతుము, దీనితోనే దేవుని పోలికెగా పుట్టిన మనుష్యులను శపింతుము." ఆ తర్వాత అతడు ఇలా చెప్పాడు, "ఒక్క నోటనుండియే ఆశీర్వచనమును శాప వచనమును బయలు వెళ్లును; నా సహోదరులారా, యిలాగుండకూడదు." అలా ఎందుకు ఉండకూడదో వివరించటానికి అతడు తర్వాత ఒక అలంకారిక ప్రశ్నను సంధించాడు; "నీటి బుగ్గలో ఒక్క జెల నుండియే తియ్యని నీరును చేదు నీరును ఊరునా?" (యాకోబు 3:9-11). మన నోరు మన గుణం యొక్క పరిస్థితిని బయలు పరుస్తుంది గనుక అలా ఉండకూడదు. మనం మన నాలుకను నియంత్రించుకోలేము కాని మనం మన గుణంలోని నాణ్యతను మార్చుకోగలం (యాకోబు 3:5-8). ప్రజలతో మనకున్న సంబంధాలను మనం సరిచేసుకోగలము. సమస్య బయట అక్కడ లేదు ఇక్కడే లోపల ఉంది (మత్తయి 7:1; రోమా 2:1).

"వ్యభిచారిణులారా, యీ **లోక స్నేహము** దేవునితో వైరమని మీరెరుగరా?" అని యాకోబు తన పత్రిక 4:4లో అడిగినప్పుడు తనను తాను వ్యతిరేకించుకుంటున్నట్లు కనపడుతుంది. మనం ఊహిస్తున్నట్లుగా యాకోబు పత్రికలోని సాహిత్యపరమైన సందర్భంలో అతడు తనను తాను వ్యతిరేకించుకోలేదు; అయితే, అతడు క్రైస్తవ సంబంధాలలో ఉన్న విరుద్ధాన్ని తెలియజేసాడు. "క్రీస్తునందు"న్న దేవుని నిత్య కుటుంబంతో మనకున్న సంబంధాలు లోకంతో ఉన్న సంబంధాలకంటే విభిన్న స్వభావంగలవై యున్నాయి (హెబ్రీ. 2:11-13).

2 కొరింథీ. 1:12లో పౌలు ప్రాథమికమైన మరియు ద్వితీయ స్థాయిలో ఉన్న సంబంధాలను రెండింటిని గూర్చి మాట్లాడుతున్నాడు. ఆరోగ్యకరమైన భౌతిక కుటుంబాలు ప్రాథమిక సంబంధాలను కలిగియున్నాయి. మనం కలసి ఆనందిస్తాం మరియు ఒకరితో ఒకరం దుఃఖిస్తాం (1 కొరింథీ. 12:26). ప్రాథమిక సంబంధాలు వాటి మూలాలను సహోదరప్రేమ (ఫిలదెల్ఫియా)లోను మరియు ప్రేమ (అగాపే)లోను కలిగియుంటాయి. 2 పేతురు 1:7 చూడండి. సహోదరప్రేమ ద్వితీయ సంబంధాలలో సాధకం చేయబడదు; అంటే, ప్రజలు తమ సాధారణ లక్ష్యాలను గాని తమ సుఖఃదుఖఃలను గాని ఒకరితో నొకరు పంచుకోరు. పౌలు మరియు ఫిలిప్పి సంఘం ఒక ఆరోగ్యకరమైన ప్రాథమిక సంబంధాన్ని ఎందుకు కలిగియున్నారో అర్థం చేసుకోవడానికి దయచేసి ఫిలిప్పీ పత్రికలోని మొదట అధ్యాయాన్ని చదవండి. గమనిక: పాలివారైయుండుట 5వ.; పాలివారైయున్నారు 7వ.; దయారసమును బట్టి 8వ.; మీ ప్రార్థన వలనను 20వ.; మిమ్మును బట్టి మరి అవసరమైయున్నది 24వ.; శ్రమపడుటయు 30వ.

లోక రాజ్యంలోని ప్రజలతో పౌలుకున్న సంబంధాన్ని గూర్చి ఒక అపరాధరహిత మనస్సాక్షిని నిర్వహించటానికి అతడు ఆసక్తి కలిగియున్నప్పటికినీ, సంఘానికి అతడిచ్చే విరుద్ధమైన సూచన ఏమిటంటే, "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి" (2 కొరింథీ. 6:14). దయచేసి 3వ భాగంలో నాలుగవ పాఠాన్ని మరియు ఐదవ పాఠాన్ని మరోసారి చూడండి. ఇక్కడ మన ఆసక్తి "జోడుగా" అనే పదంలో ఉంది. క్రైస్తవులు లోకంలో జీవిస్తారు కాని లోకజ్ఞానం ప్రకారం కాదు. "మేము శరీరధారులమై నడుచుకొనుచున్నను శరీర ప్రకారము యుద్ధము చేయము" (2 కొరింథీ. 10:3). మనం క్షయమయిపోయే ప్రజలతోను మరియు అత్యాశపరులైన ప్రజలతోను జీవిస్తున్నాం. మన ఇంటి ప్రక్కన ఉండేవారు మోసగాళ్లు మరియు విగ్రహారాధికులు కావచ్చు. "మనస్సాక్షి నిమిత్తము ఏ విచారణయు చేయక" మనం వారితో కలసి ఉంటాము (1 కొరింథీ. 10:27). మనం "ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల"వారముగా మారవచ్చును, కాని మనం వారితో పాలుపొందము (1 కొరింథీ. 9:22; 10:21).

సహవాసం అనేది క్రైస్తవులు మన సహవాసంలో కలిగియుండే ఏకైక సంబంధమైవుంది. ఈ క్రింద వున్న సంగ్రహణ 4వ భాగం, ఐదో పాఠం నుండి తీసుకోబడింది.

*కొయినొనియా అను పదం 1కొరింథీ. 10:16లో సహవాసం (KJV) మరియు పాలుపుచ్చుకొనుట (NIV)గా తర్జుమా చేయబడినది పైనున్న సందర్భాలలో "సహవాసం" అని వాడబడిన పదం నుండి మనం ఏం అర్థం చేసుకుంటాం?*

1. *భౌతిక క్షేమం కోరకు పరిశుద్ధులకు ఒకరి పట్ల ఒకరికి **సాధారణ జాగ్రత్త** అనేది వుంది (2 కొరింథీ. 8:8, 9, 13).*
2. *క్రైస్తవులు యేసుతో **సాధారణ మనస్సును మరియు ఆలోచనలను** పంచు కుంటాము (1 కొరింథీ. 1:10; 2:16).*
3. *దేవుని సంఘంగా మనం ఒక **సాధారణ విశ్వాసాన్ని** కలిగియుండగా, మనం దేవుని రాజ్యంలో దేవుని "కుమారులు మరియు కుమార్తెలు"గా ప్రస్తుత గుర్తింపును మరియు సహవాసాన్ని ఆనందిస్తాం (1 కొరింథీ. 4:20; 2 కొరింథీ. 5:7, 16, 17; 6:18).*
4. *క్రీస్తు శ్రమలోని **సహవాసంలో** పాలుపంచుకోవటం అనేది దేవుని యొద్ద నుండి వచ్చే ఆదరణకు ఎలా నడిపిస్తుందో మనం అర్థం చేసుకుంటాం (2 కొరింథీ. 1:5-8).*
5. *దైవత్వంతో మరియు క్రీస్తు శరీరంలోని తోటి సభ్యులతో ఉన్న క్రైస్తవుల సహవాసం అనేది 1 కొరింథీ. 10:17లో "ఒక్క రొట్టె మరియు ఒక్క శరీరం" అనే వేదాంతమై వుంది.*

**సంగ్రహణ ముగింపు**

"లౌకిక జ్ఞానమునను సరింపక ..... దేవుని కృపనే అనుసరించి" అని పౌలు ఎందుకు చెప్పాడో మనం చూస్తున్నాం (2 కొరింథీ. 1:12). పరిశుద్ధాత్మచేత దేవుని ఆదరణగల సన్నిధితో పాటు క్రైస్తవుల జీవితాలలోనికి యేసు యొక్క శ్రమ విస్తరిస్తుంది (2 కొరింథీ. 1:3-7). దేవునితో మన సంబంధం కృప మీద ఆధారపడి ఉంది (1 పేతురు 1:17-21; 1 యోహాను 4:7-13).

> *మీరు క్షయ బీజము నుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా **అక్షయ బీజము** నుండి **పుట్టింపబడినవారు** గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి. ఏలయనగా -సర్వశరీరులు గడ్డిని పోలినవారు, వారి అందమంతయు గడ్డిపువ్వువలె ఉన్నది; గడ్డి ఎండును దాని పువ్వును రాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును. మీకు ప్రకటింపబడిన సువార్త యీ వాక్యమే.*
> *1 పేతురు 1:22-24.*

లోకంలోని ప్రజల మధ్య ఉండే సంబంధాలు సమయానికి మరియు భౌతిక వస్తువులకు పరిమితం. కృపా కారకం కొరత అవుతుంది. లోకంలో ఉన్న పరిపక్వతగల మానవుడు పాపియైన మానవుడు. అతడు క్రీస్తును తృణీకరిస్తున్నంత కాలం అతడు శరీరంలోను మరియు ప్రాణంలోను క్షయమయ్యే స్థానంలో ఉంటాడు (1 కొరింథీ. 1:18). పరిపక్వతగల ప్రజలందరూ పాపులే (రోమా 3:22, 23). క్రైస్తవులు విశ్వాసంచేత జీవించే పాపులైయున్నారు; కాబట్టి, మనం కృపలో కనికరాన్ని పొందుతూ ఉంటాము (ఎఫెసీ. 2:8; రోమా 11:32).

> *క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది; ఏలాగనగా అందరి కొరకు ఒకడు మృతి పొందెను గనుక అందరును మృతిపొందిరనియు, జీవించువారిక మీదట తమ కొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచిన వాని కొరకే జీవించుటకు ఆయన అందరి కొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాము. కావున ఇక మీదట మేము శరీర రీతిగా ఎవనినైనను ఎరుగము; మేము క్రీస్తును శరీర రీతిగా ఎరిగియుండినను ఇక మీదట ఆయనను ఆలాగు ఎరుగము. కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను; సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచు కొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. 2 కొరింథీ. 5:14-18.*

క్రైస్తవులు దేవునితో సమాధానపరచబడ్డారు. మనం పిల్లలమైయున్నప్పుడు మనం దేవునితో ఉన్నాం కాని మనం పరిపక్వతచెందిన తరువాత మనం వేరు చేయబడ్డాం (అందరూ మృతి పొందిరి), కాని ఇప్పుడు కృపవలన మనం మరలా ఆయన బిడ్డల ముగా దేవునితో ఉన్నాము (మత్తయి 18:2-6; యోహాను 5:24). కటలస్సొ అనే గ్రీకు పదం "సమాధానపరచుట"గా తర్జుమా చేయబడింది. దాని అర్థం ఏమిటంటే, దేవునితోగల క్రైస్తవుల సంబంధం పూర్తిగా మారిపోయింది, కనుక మన పాపాలకు మనమిక ఏ మాత్రం దాసులం కాదు. "కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు" (గలతీ. 4:7).

మన సంబంధాలు కృప మీద ఆధారపడి వున్నాయి మరియు అవి నిత్యముగా వుంటాయి. మన కొరకైన దేవుని ప్రేమను బట్టి, మన సంబంధాలు శ్రమ మరియు ఆదరణ దృక్పథం మీద రూపొందించబడ్డాయి. దయచేసి 5వ భాగం, ఒకటవ పాఠాన్ని చూడండి. ఇది ఒక ప్రేమ కార్యమైయున్నది (1 కొరింథీ. 13:4-9). అయితే మరి ప్రాథమిక సంబంధాలు ఏ సూత్రాల మీద కట్టబడగలుగుతాయి?

1. 2 కొరింథీ. 1:13, 14. క్రైస్తవుల జీవితాలు సంఘ సహవాసంలో స్పష్టంగా కన్పించేవై యున్నాయి. మనం ఒకరినొకరం అర్థం చేసుకుంటాం. ఏం అర్థం చేసుకోబడ గలదో మనం దానినే మాట్లాడతాం. మనం ఒక అభివృద్ధి చెందే కార్యక్రమంలో ఉన్నామని మనకు తెలుసు. విద్యార్థులు ఒకరితోనొకరు బలమైన సంబంధాలను అభివృద్ధి చేసుకుంటారు, ఎందుకంటే వారు ఒకే విధమైన లక్ష్యాలను కలిగి యున్నారు. వారిలో కొంతమంది ధనికులు మరియు మరికొంత మంది పేదవారు అయినప్పటికినీ వారు తరుచూ ఒకే విధమైన వస్త్రాలను ధరిస్తారు.

వారు ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటారు, ఎందుకంటే వారంతా "ఆత్మలో దీనత్వపు వైఖరిని" కలిగియున్నారు. వారు తమ తోటి వారిలోని బలహీనతలను అంగీ కరిస్తారు ఎందుకంటే అందరూ తమ లక్ష్యాలకు సంబంధించి కొరతలను కలిగి యుంటారు. వారు ఒకరినొకరు సాధించిన వాటిని గూర్చి అతిశయపడేలా అలవాటు పడ్డారు. ప్రాథమిక సంబంధాలను రూపొందించటానికి తమకున్న అసమర్థతను బట్టి ఉబ్బితబ్బిబ్బయ్యే వ్యక్తిత్వాలు గలవారు బలహీన గుణాన్ని కలిగియుంటారు (1 కొరింథీ 8:1).

2. 2 కొరింథీ. 1:15-17. పౌలు సంఘంతో కలిగియున్న సంబంధం పైన చెప్పబడిన సూత్రాల ఆధారంగా ఆరోగ్యకరమైనదని తలంచాడు. అతడు సంఘసభ్యుల అనేకమైన ఉద్రేకాలను జమ చేసాడు. అతడు వారి కోసం శ్రమ పడ్డాడు మరియు వారిని ఆదరించటానికి కష్టపడి పని చేసాడు; కాబట్టి వారికి మంచి చేయాలన్న స్వభావంతో తన "ప్రణాళికను మార్చుకోవడాన్ని" వారు అంగీకరిస్తారని అతడు నమ్మాడు.

బలమైన సంబంధాల కోసం ఉన్న సూత్రం ఏమిటంటే అవసరత వచ్చినప్పుడు మరియు ఒకవేళ అవసరమైతే క్రైస్తవులు ఒకరి కోసం ఒకరు శ్రమపడి ఆదరించు కుంటారు. ఒక కారణాన్ని బట్టి మనం ఒకరితో ఒకరం కలసి ఆనందిస్తాం. ఈ రకమైన ప్రేమ కార్యాలు తోటి సభ్యులకు ఉద్రేకాలను జమ చేయడంలో సహాయ పడ్డాయి. కొన్ని సార్లు మనం ఇతరులు ఆశించినంతగా చేయడంలో విఫల మవుతాం కాని మనం గనుక మన వైఫల్యాన్ని గూర్చి పారదర్శకంగా ఉన్నట్లయితే వారు మనల్ని క్షమిస్తారు. కొన్ని సందర్భాలలో, మన పాపాన్ని బట్టి మనం మన వైఫల్యాన్ని ఒప్పుకోవాల్సివస్తుంది. మనం వారి క్షమాపణను అడిగి మన సంబంధాలను కొనసాగించాలి. మనం మన మనస్సాక్షుల నుండి అపరాధరహిత సాక్ష్యాన్ని కలిగియుంటే, పౌలు చెప్పినట్లుగా మనం మన పరిస్థితిని బహిరంగంగాను మరియు యదార్థంగాను తెలియజేయడానికి గట్టిగా ప్రయత్నించాల్సిన అవసరత ఉంటుంది.

3. సంబంధాలు అనేవి సహవాసంలో ఉన్న వారి హృదయాల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. పౌలు చెప్పేదేమిటంటే, "మీయందు కనికరము కలిగినందున నేను మరల కొరింథీనకు రాలేదు. నా ప్రాణము తోడు ఇందుకు దేవునిని సాక్షిగా పెట్టుచున్నాను" (2 కొరింథీ. 1:23). అతని మనస్సాక్షి అపరాధం లేనిదైయుంది కాని అది పరిస్థితిని సరిచేయలేదు. ఒక మంచి సంబంధాన్ని నిర్వహించటానికి పౌలుకున్న గుణంలోని నాణ్యతను గూర్చి సంఘం ఒప్పుకోవాల్సి ఉంది. పౌలు మన కోసం ఒక సూత్రాన్ని ప్రదర్శించాడు. అతడు యదార్థతను మాత్రమే కలిగియుండటం కాదు, కాని అతడు వారి సహవాసాన్ని ఆపేక్షతో కోరుతున్నాడనే విషయాన్ని కొరింథీయులకు చెప్పడం కోసం అతడు తనను తాను ఋజువు చేసుకునే బాధ్యతను అంగీకరించాడు. అతడు వారికి ఇలా "మీ ఆనందమునకు సహకారులమైయున్నాము" (2 కొరింథీ. 1:24) అని అభయ మిచ్చాడు.

4. 2 కొరింథీ. 2:5-11. అకయలోని సంఘంలో ఒక పరిస్థితి పెరిగి పెద్దదిగా మారింది. ఒక సభ్యుడు తాను చేసిన తప్పును బట్టి పశ్చాత్తాపడి మారుమనస్సు పొందాడు కాని ఈ వ్యక్తిని క్షమించటానికి సంఘం సిద్ధంగా లేదు. 2వ భాగం, ఐదో పాఠాన్ని చూడండి. క్షమాగుణం ప్రేమను పురికొల్పుతుంది (లూకా 7:40-48). క్షమాపణ లేకుండా ప్రాథమిక సంబంధాలు లేవు. ప్రాథమిక సంబంధాలు ప్రేమ (అగాపే) మీద ఆధారపడి వుంటాయి. మన స్నేహితుడు మనకు శత్రువుగా మారినప్పుడు, ఒక ఆరోగ్యకరమైన సంబంధాన్ని నిర్వహించగలగటానికి "స్నేహ పూర్వక ప్రేమ" (ఫిలదెల్ఫియా) చాలదు (రోమా 5:6-8). "లోకమంతయు దుష్టునియందున్న"ప్పటికినీ సాతాను ఇంకా సంతోషంగా లేడు (1 యోహాను 5:19). సాతాను సంఘాన్ని మోసగించాలని చూస్తున్నాడు. ఒక సంఘం తమ గొడవలను సరిచేసుకోలేని సమయంలో వాడు అలాగే చేస్తున్నాడు. క్షమాపణ కీలకమైన కారకం. 3వ భాగం, ఐదో పాఠాన్ని చూడండి.

5. 2 కొరింథీ. 5:11-13. సహవాసం అనే పదం చేత నిర్వచించబడిన ఒక సంఘ సహవాసాన్ని నిర్వహించే నిమిత్తం ఒక క్రైస్తవుడు ఎంత దూరం వెళ్లాల్సిన అవసరత ఉంది? వారి మనస్సాక్షి నుండి వెలువడిన తీర్పును విన్నవించడం ద్వారా సంఘం తన ప్రస్తుత "సంబంధపు సవాలు"ను ఎదుర్కోవాలని పౌలు అడిగాడు. దయచేసి 2 కొరింథీ. 6:3-13; 7:2-4 చదవండి. ఒక వ్యక్తి అతడు లేదా ఆమె తన వ్యక్తిత్వాన్ని మంచి గుణంతో ఋజువు చేసుకోవడానికి ప్రయత్నించే వ్యక్తి చేసే ఈ రకమైన విన్నపం పారదర్శకతపై ఆధారపడి ఉంటుంది. క్రీస్తు శరీరంలోని సహవాస సంగతి సరిచేయబడితే, ఇతర వర్గాల వారు తమ తీర్పులను హృదయం ఆధారంగా చేస్తున్నారని ఖచ్చితంగా చెప్పటానికి వారు తమ మనస్సాక్షులను పరిశీలించుకోవాలి. లౌకిక జ్ఞానంగా కనపడే దాని చేత వారు తాకబడలేదని ఖచ్చితంగా చెప్పటానికి తమ్మును తాము పరిశీలించు కోవాల్సిన అవసరత ఉంది. కొరింథీ సందర్భంలో కొంత మంది సాతాను చేత మరియు వాడి దొంగ అపొస్తులుల బృందం చేత మోసగించబడ్డారనడం సాధ్యమే. (2 కొరింథీ. 11:13-15).

సంబంధాలను నిర్వహించడానికి పైన చెప్పబడిన సూత్రాలు ఈ గొప్ప నాటకంలో పొందుపర్చబడ్డాయి. ఈ నాటకం పౌలుకు మరియు అకయలోని సంఘాలకు మధ్య జరిగింది. తీతు మంచి వర్తమానంతో చేరాడని తెలుసుకొనుటకు మనం సంతోషంగా ఉన్నాం (2 కొరింథీ. 7:6, 7).

## చర్చ కోసం ప్రశ్నలు

1. క్రైస్తవులు గనుక ఒకవేళ నీతిని జరిగించే వారైతే, క్రైస్తవులు కాని ప్రజలతో ఉన్న తమ సంబంధాలను గూర్చి వారెందుకు ఆసక్తి కలిగియున్నారు?
2. సంబంధాలను గూర్చి పౌలు మరియు యాకోబు ఇద్దరూ ఒక విరుద్ధాన్ని ఏ విధానంలో తెలియజేసారు?
3. "జోడుగా" అనే పదం "క్రీస్తునందు" ఉన్న క్రైస్తవుల సహవాసాన్ని ఎలా నిర్వచిస్తుంది?
4. క్రైస్తవులు కాని పరిపక్వతగల ప్రజలతో క్రైస్తవులు సహవసిస్తారా?
5. సహోదరప్రేమకు మరియు ప్రేమ (అగాపే)కు ఉన్న ఒక తేడా ఏమిటి?
6. ఒక ప్రాథమిక సంబంధాన్ని నిర్వచించండి?
7. క్రైస్తవులు కేవలం ఆనందించటం మాత్రమే కాదు, కాని దేవుని కృపలో కొనసాగింపు అవసరం అనే వాస్తవం సంఘంలో ప్రాథమిక సంబంధాలను నిర్వహించటానికి ఎలా సహకరిస్తుంది?
8. యేసుక్రీస్తు అందరి కోసం చనిపోయాడు అనే వాస్తవం భూమి మీద ఉన్న పరిపక్వతగల ప్రజలందరిని గూర్చి ఏం స్థాపిస్తుంది?
9. క్రైస్తవుల సమాధానపరచు పరిచర్య అనేది మన "స్వ చిత్తానికి" అంటే మనల్ని మనం పరిశీలించుకోవడానికి ఎలా సహాయపడుతుంది?
10. ఒక ఆరోగ్యకరమైన సంబంధాన్ని నిర్వహించటానికి గాని తిరిగి సరిచేసుకోవడానికి గాని ఉన్న పారదర్శక విలువను వివరించండి?
11. పౌలు సంఘాన్ని దర్శిస్తానని తాను వాగ్దానం చేసినట్లుగా తన వాగ్దానాన్ని నెరవేర్చనందుకు అతని వివరణను సంఘం అంగీకరిస్తుందని అతడు ఎందుకు తలంచాడు?
12. ప్రజలకు ఉద్రేకాలను జమ చేయడంలో ఉన్న విలువ ఏమిటి?
13. సంఘసభ్యుల మధ్య క్షమాపణ అవసరమైన సందర్భం వృద్ధి చెందినప్పుడు, సంఘ సహవాసాన్ని నిర్వహించటానికి సహోదరప్రేమ ఎందుకని చాలదు?
14. క్షమాపణ అనేది రాకపోతే, ఆ పరిస్థితిలో ఉన్న సభ్యుడ్ని మోసగించడానికి వేచి యున్నది ఎవరు?
15. పౌలు తాను యేసుక్రీస్తు అపొస్తలునిగా తన సహవాసాన్ని స్వీకరించటానికి గాని తృణీకరించటానికి గాని సంఘ మనస్సాక్షులకు చివరిగా విన్నపం చేసాడు. సంఘసభ్యులు ఈ విధమైన విన్నపాన్ని చేసినప్పుడు ఒక సంతోషకరమైన సంగతిని పొందటానికి ఇరుప్రక్కల అవసరమైనది ఏమిటి?